క్లుప్తంగా

నేడు బీఎస్పీ ఆధ్వర్యంలో దీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బడంగ్‌పేట్: టీఎస్‌పీఎస్సీ గ్రూప్ వన్ పేపర్ లీకేజీకి వ్యతిరేఖంగా, నిరుద్యోగులకు అండగా మంగళవారం ఇందిరాపార్క్‌లోని ధర్నా చౌక్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. వీరితో పాటు అఖిల పక్ష నేతలు కూడా హాజరుకానున్నట్లు వెల్లడించారు. కావున నిరుద్యోగులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఇందుమతి, బాలాపూర్ మండల అధ్యక్షుడు కిరణ్, అంజన్‌కుమార్, జ్ఞానేశ్వర్, రాజ్‌కుమార్, కార్తిక్, ప్రవీణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నందు ఆర్మీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు

హుడాకాంప్లెక్స్: నందు ఆర్మీ ఫిజికల్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ నందులాల్ నాయక్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు ఉదయం 6 నుంచి 7.30 వరకు వేసవి శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఫిట్నెస్ వెయిట్ లాస్, తైక్వాండో వంటి క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఏప్రిల్ 24 నుంచి మే 20వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 96669 94708 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

జాతీయ ఒలంపియార్డ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న ఉపాధ్యాయురాలు

మీర్‌పేట: నగరంలో జరిగిన నేషనల్ ఒలంపియార్డ్ సీ.వీ.రామన్ టాలెంట్ టెస్ట్‌లో మీర్‌పేట గాయత్రినగర్ రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సోమవారం జోనల్ డీన్ ప్రమీల మాట్లాడుతూ.. టెస్ట్‌లో తమ పాఠశాలలో 1వ తరగతి విద్యార్థిని భవన్యరెడ్డి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, 6వ తరగతి విద్యార్థిని సహస్ర 6వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని చదువుతో పాటు అన్ని పోటీ పరీక్షల్లో సత్తా చాటేలా బోధన అందిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుముదవల్లి, డీఐ క్రాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న పెండ్యాల నగేష్, అరవింద్ శర్మ

దిల్‌సుఖ్‌నగర్: మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సోమవారం వారు ఎన్టీఆర్‌నగర్‌లోని మసీదులో ప్రభుత్వం ముస్లింలకు పంపిణీ చేసిన రంజాన్ కానుకలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరెల్లి వెంకట్‌రెడ్డి, మారోజు రామాచారి, ముప్పిడి లింగస్వామిగౌడ్, కొండ్ర శ్రీనివాస్, ఎంఏ సాజీద్, జగన్మోహన్‌రెడ్డి, దుబ్బాక శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పిన రాష్ట్ర ప్రభుత్వం

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్

కడ్తాల్: ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ముస్లింలకు కల్పిస్తామన్నా 12 శాతం రిజర్వేషన్ నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రంజాన్ తోఫా అక్కర్లేదని, ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి, ముస్లింల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజేశ్, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- చిన్నారి వైద్యానికి రూ.1లక్ష చెక్కు అందజేత
- ఇంటి పన్ను తగ్గించాలంటూ నేతల విన్నపం
- పాలకవర్గంతో తీర్మానం చేయిస్తానని మంత్రి హామీ



చిన్నారి తల్లికి చెక్కు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి



మహేశ్వరం: మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచ్ యాదయ్య తదితరులు

మీర్‌పేట: నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక వరమని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ అంబేడ్కర్‌నగర్‌కు చెందిన లక్ష్మి కూతురు (18 నెలలు) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యం చేయించుకునే స్తోమత లేకపోవడంతో కార్పొరేటర్ బాలమణి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె మంత్రి సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా.. మంజూరైన రూ.1 లక్ష చెక్కును సోమవారం మంత్రి చిన్నారి తల్లికి అందజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్‌నగర్ అధ్యక్షుడు ఓంప్రకాశ్, నాయకులు సహదేవ్, జంగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించాలి..

ఇంటి పన్ను తగ్గించాలని న్యూ గాయత్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు బాలరాజు ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన మంత్రి సబితారెడ్డి.. త్వరలోనే మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పన్ను తగ్గించేందుకు పాలకవర్గంతో తీర్మానం చేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు ఓంకుమార్, పీఎస్ఎస్ సంపత్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు కుమార్, శరత్‌బాబు తదితరులు ఉన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

మహేశ్వరం: మహేశ్వరంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. సోమవారం ఆకన్‌పల్లి సర్పంచ్ ముక్కెర యాదయ్య ఆధ్వర్యంలో మన్సాన్‌పల్లి–కోళ్లపడకల్ వయా ఘట్టుపల్లి, కన్‌పల్లి గ్రామాలను కలిపే బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి రూ.15.20 కోట్ల నిధులు మంజూరు చేయగా.. ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు నగరంలోని ఆమె నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహేశ్వరం గేటు నుంచి మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంతో పాటు ఎల్ఈడీ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురుప్రీత్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జితెందర్ నాయక్, నర్సింహ, దేవేందర్, శ్రీకాంత్, గణేశ్, నరేష్ గౌడ్, శంకర్, నర్సింహ, శ్రీశైలం, యాదయ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలతో సర్కార్ వెట్టిచాకిరీ

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్

మహేశ్వరం: తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏళ్లు దాటినా.. వీఓఏల బతుకులు మారలేదని, చాలీచాలని జీతాలు ఇచ్చి వారితో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవికుమార్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఓఏలకు సెర్ప్ కేవలం రూ.3,600ల గౌరవవేతనం ఇస్తూ.. కొత్తకొత్త పనులు చేపిస్తూ.. పనిభారం పెంచుతుందని విమర్శించారు. వెంటనే వీఓఏల వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. రూ.10 లక్షల సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శేఖర్, పలువురు వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



నిరవధిక సమ్మె చేస్తున్న సీఐటీయూ నాయకులు, వీఓఏలు

ఫిజికల్ డైరెక్టర్లకు దరఖాస్తుల ఆహ్వానం

హుడాకాంప్లెక్స్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి 31వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు అర్హులైన శిక్షకుల నుంచి కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. శిబిరం నిర్వహించిన వారికి రూ.4వేల గౌరవ వేతనంతో పాటు క్రీడా సామగ్రిని అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల శిక్షకులు క్రీడాంశం, క్రీడా ప్రాంగణ ప్రదేశం, సెల్ నంబర్‌తో దరఖాస్తును ఈ నెల 27వ తేదీ లోపు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలోని జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తండాల అభివృద్ధికి కృషి చేస్తా

బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్



వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభిస్తున్న తూళ్ల

మహేశ్వరం: గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎన్డీతండా గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న దయ్యాల్‌గుండు తండాల్లో మరమ్మతుకు గురైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తన సొంత ఖర్చుతో మరమ్మతు చేయించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. 2016లో తన తండ్రి దేవేందర్ గౌడ్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇంతకాలం తరువాత అది మరమ్మతుకు గురికాగా.. రిపేర్ చేయించి వినియోగంలోకి తెచ్చానని చెప్పారు. గిరిజన తండాలు, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తాను నిరంతరం పని చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాధవచారి, మహేశ్వరం ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, పార్టీ నాయకులు దేశ్యా నాయక్, హరిలాల్, హనుమంత్ నాయక్, రఘుపతి గౌడ్, సురేష్ కృష్ణ నాయక్, వినోద్, దేవేందర్, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల ఐక్యత కోసం కృషి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

కందుకూరు: సర్వమతాల ఐక్యత కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి నేదునూరులో ఆ పార్టీ మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ఎంతో విశిష్టమైందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, సయ్యద్ అజీజ్, సభావత్ గణేశ్‌నాయక్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, పాండురంగారెడ్డి, బాబు, జగన్, దర్శన్, రాంరెడ్డి, సోహైల్, టిల్లు, నారాయణ, ఎండీ సల్మాన్, ఖాజా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకాదు.. డంపింగ్ యార్డు!



ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం విస్తరిస్తున్న నేపథ్యంలో సమస్యలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. నాడు పట్టణ శివార్ల నుంచి వేసిన బైపాస్ రోడ్డు.. నేడు పట్టణంలో కలిసిపోయింది. ఈ రోడ్డుకు ఇరువైపులా పలు కాలనీలు, ఇళ్లు, ఫంక్షన్‌హాల్స్ అనేకంగా వెలిశాయి. అయితే అందుకు తగినట్లుగా మున్సిపల్ సిబ్బంది.. పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్లాస్టిక్, చికెన్, మటన్, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వ్యర్థాలను ఈ రోడ్డు వెంట పారబోస్తుండడంతో డంప్ యార్డును తలపిస్తోంది. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు జలాలు ఈ దారిలో ప్రవహిస్తున్నాయి. ఈ వ్యర్థాల కోసం పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమల వృద్ధి అధికమవుతోంది. దీంతో పరిసరప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అవార్డుల కోసం..

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ఎంపికకు ప్రత్యేక బృందం వస్తుందని ముందుగా తెలియగానే పట్టణంలోని రహదారులను శుభ్రంచేసి, ప్రధాన రోడ్లు, కూడళ్ల వద్ద చెత్త డబ్బాలను పెట్టి, ఉపయోగంలేని మరుగుదొడ్ల గోడలకు రంగులువేసి తీర్చిదిద్దుతున్నారు. సోదాకు వచ్చిన బృందానికి పట్టణంలో మెరుగ్గా ఉన్న ప్రాంతాలను మాత్రమే చూపెడుతూ.. అవార్డులు పొందే ప్రక్రియలో మున్సిపాలిటీ ముందు వరుసలో ఉండేందుకు అధికారులు ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని, అదే శ్రద్ధ పట్టణ శివారులోని కాలనీల రోడ్లు, బైపాస్‌పై చూపిస్తే బాగుంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా.. ఇక్కడ వంతెన నిర్మిస్తే రవాణకు ఇబ్బందులు ఉండవని, అలాగే వ్యర్థాల పారబోత తగ్గుతుందని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

‘కంటివెలుగు’ను వినియోగించుకోవాలి

కందుకూరు: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి, ఎంపీపీ జ్యోతిపాండు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేటలో సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్ గుప్తా, ఎంపీటీసీ సభ్యుడు రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అర్హులు లబ్ధిపొందాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శకుంతలరెడ్డి, నాయకులు సాయిలు, శేఖర్‌గుప్తా, కార్తీక్, సదానంద్‌గౌడ్, శివప్రసాద్‌చారి, నవీన్, వెంకటయ్య, మహేందర్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడ: కంటివెలుగు శిబిరంలో కౌన్సిలర్ రవినాయక్ తదితరులు

తుక్కుగూడలో..

తుక్కుగూడ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 10వ వార్డులో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా నేడు రాష్ట్రంలో వైద్యులు లక్షలాది మందికి కంటి పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఉచితంగా నేత్ర పరీక్ష చేయించుకొని మందులు, కళ్లద్దాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, డాక్టర్ రాజ్‌కుమార్, మున్సిపల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతు చేయించండి

మంచాల: గుంతల మయంగా మారిన గ్రామీణ ప్రాంత రోడ్లను ప్రభుత్వం వెంటనే మరమ్మతు చేయించాలని సీపీఎం మండల కమిటి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలోని ఆగాపల్లి–మంచాల, దాద్‌పల్లి–రంగాపూర్, చిత్తాపూర్–మంచాల, తిప్పాయి గూడ–తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్–ఆరుట్ల, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయని చెప్పారు. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రజలు నరకం చూస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రోడ్లను బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్యాం సుందర్, నాయకులు జంగయ్య, రాజు, స్వామి, లెనిన్, వెంకన్న, యాద య్య, దినకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేస్తా

తలకొండపల్లి: మౌలిక సదుపాయాలు, వనరులు ఏర్పాటు చేసి తండాలను అభివృద్ధి చేస్తామని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. గిరిజనులు కడు దయనీయ స్థితిలో ఉన్నారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బల్సులపల్లితండాలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు తన జెడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షల ప్రొసీడింగ్ కాపిని తండావాసులకు హైదరాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసునాయక్, లక్ష్మణ్‌నాయక్, రవి నాయక్, రాథోడ్ యూత్ కోశాధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించండి

మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

తుక్కుగూడ: క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని మహేశ్వరం మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ సర్పంచ్ ముప్పిడి నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన తుక్కుగూడ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) 07 సీజన్ ముగియగా.. పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు, జ్ఞాపికలు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ బరిగెల రాకేష్‌గౌడ్ టీమ్‌కు రూ.30 వేల నగదు, జ్ఞాపిక, రెండో స్థానంలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ స్నేహ సురేష్ టీమ్‌కు రూ.20 వేల నగదు, జ్ఞాపిక, రన్నర్‌గా నిలిచిన హేమంత్‌గౌడ్‌కు చెందిన పంజాబ్ కింగ్స్ జట్టుకు రూ.10 వేల నగదు, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని, కౌన్సిలర్లు రాజు, హేమలత, నాయకులు సురేష్, వెంకట్‌స్వామి, శంకరయ్య, ప్రభాకర్, హేమంత్, రాకేష్, శివారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు



యాచారం: సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ఆధ్వర్యంలో మాడ్గుల, ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి.. యాచారం ప్రభుత్వ వైద్యాధికారి డా. ప్రియాంక, ఎలిమినేడు ప్రభుత్వ వైద్యాధికారి డా.నాగయ్యల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఎవరికైనా గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణం కాపాడడానికి సీపీఆర్ ఎంతో కీలకమని చెప్పారు. కార్యక్రమంలో మాడ్గుల వైద్యాధికారి డా.మోహన్, ఇర్విన్ వైద్యాధికారి డా.రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: మండల పరిషత్ సామవేశ మందిరంలో యాచారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాజ్యలక్ష్మి, ప్రియాంక, నాగయ్య, లలిత, ఉమారాణిలు సీపీఆర్‌పై ఆయా గ్రామాలకు చెందిన ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురయ్యేవారిని ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు సీపీఆర్ చేస్తే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మార్నింగ్ వాక్‌లో కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ సుజాతానాయక్

హస్తినాపురం: నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ఎల్‌బీనగర్ శాసన సభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం తెల్లవారు జామున హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సుజాతా నాయక్, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం కోటి 77లక్షల రూపాయల నిధులను మంజూరు చేశామన్నారు. ఆ పనులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైనేజీ సమస్యతోపాటు పార్కుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని, టీకేఆర్ బస్టాపు దగ్గర ట్రంక్‌లైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరగా.. స్పందించిన ఎమ్మెల్యే ట్రంక్‌లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. పార్కులలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి సుందరంగా తీర్చి దిద్దుతానని, నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా దశల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఎల్‌బీనగర్ నియోజక వర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని, అభివృద్ధిలో భాగంగా ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ హేమూ నాయక్, హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, నాయకులు నారగోని శ్రీనివాస్‌యాదవ్, ఓరుగంటి వెంకటేశ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆదిలక్ష్మి, అనిత, నాగిరెడ్డి, రోహిత్‌రెడ్డి, గోపిమధు, సాయియాదవ్, మహేందర్, బీమ్లాల్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, సయ్యద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగావైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న వైద్యులు

తలకొండపల్లి: రాంపూర్‌లో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జెడ్పీటీసీ వెంకటేశ్, హైదరాబాద్ కామినేని ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ఈ శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. కావున ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 310 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, యాదయ్య, మనోహర్, మహేశ్, సంపత్, కృష్ణారెడ్డి, నర్సింహ, జానయ్య, కుమార్, రాజెందర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, బుచ్చిబాబు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.